www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
26 ఫిబ్రవరి 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

## బిజెపి ఎస్టి మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్



**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ కు చెందిన గుగులోతు శ్రీకాంత్ నాయక్ నియామకం జరిగింది. ఈ మేరకు ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జె. కళ్యాణ్ నాయక్ నియామకపు ప్రకటన విడుదల చేశారు. ఎస్టి మోర్చా రాష్ట్ర కార్య దర్శిగా నియమితులైన సందర్భంగా శ్రీకాంత్ నాయక్ మాట్లాడు తూ, ఎస్టి మోర్చా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డిలకు, సహకరించిన బిజెపి జిల్లా నాయకత్వానికి శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## అధికారుల అండతో

# ప్రభుత్వ భూములు కబ్జా



- గుట్టుచప్పుడుకాకుండా ప్రభుత్వ భూముల గుట్టు
- ఖాళీ జాగా కనిపిస్తే చాలు కంచెలు వేస్తున్నారు.
- గంటల తరబడి సర్వేయర్ల దగ్గర తిష్ట...
- ప్రభుత్వ స్థలం దొరికేవరకు వెతుకులాట !
- నాయానో భయానో ఇస్తే హద్దుల తో మ్యాప్
- వెలిసిన వెంచర్లలో ప్రభుత్వ స్థలాలు విల్లాలు..

**ఆర్మూర్, ఫిబ్రవరి 25( నినాదం న్యూస్)**
ఆర్మూర్, ఆర్మూర్ మున్సిపాలిటీ అంటే చాలా కాస్ట్లీ అని చెప్పవచ్చు ఆర్మూర్ డివిజన్ ప్రాంతాలలో అనేక వెంచర్లు వెలుస్తున్నాయి, హైదరాబాద్, మార్కెట్ ధర ఆర్మూర్ మార్కెట్ ధర ప్లాట్లయినా ఇళ్లయిన వ్యవసాయ భూములైన ధరలు చుక్కల్లో ఉంటాయి అయితే రియల్ వ్యాపారులు కొందరు ప్రభుత్వ అధికారులను మచ్చిక చేసుకుని వారి అండతో ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేస్తున్నారు. అని స్థానికులు అంటున్నారు. భూముల ధరలు అమాంతం పెరిగేసరికి రియల్ వ్యాపారులు వెంచర్లకు ఆనుకొనిఉన్న భూములను సైతం కబ్జా చేసి కంచేవేస్తున్నారు. అధికారుల కకృతికి కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న అడ్డు చెప్పేవారే లేరని స్థానికులు కోరుతున్నారు.

-మిగతా 2లో

### కరెంట్ చేపల

## పట్టుబడితో..రైతుల పరేషాన్

**-లో వోల్టేజ్ సమస్యతో చెరువు నీరు అందక ఇబ్బంది పడుతున్న రైతులు..**
**-కరెంటు చేపల పట్టుబడిని అరికట్టాలని అధికారులను కోరుతున్న రైతులు**



**కోదాడ, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం పాలవరం గ్రామంలోనీ పెద్ద చెరువు నీరు రోజు రోజుకి అడుగంటుతుంది. చెరువుని నమ్ముకొని పంట పొలాలు వేసిన రైతుల పొలాలకు నీరు అందక ఆందోళన చెందుతున్నారు. ఉన్న కొద్దిపాటి నీటిని ఎండిపోతున్న పంటపొలాలకు అందించాలను కుంటున్న రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మోటార్ల ద్వారా నీటిని తోడుకుంటున్న రైతులకు గ్రామములోని కొంతమంది కరెంటు ద్వారా చెపలు పడుతూ ఉండడంతో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుంది. చేపలు పట్టేందుకు విద్యుత్తు లైనులకు లింకులు తగిలించు మరి చేపల వేట కొనసాగిస్తూ ఉండడంతో లో వోల్టేజ్ సమస్య ఏర్పడి మోటర్లు ఆగిపోతున్నాయని దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమంగా కరెంటు చేపల పట్టుబడిని నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

### ముస్లింల సమస్యల పరిష్కారానికి

## రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**-కరీంనగర్ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అభినందన సభ**
**-రాష్ట్ర బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందేశం**



**కరీంనగర్ ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలంగాణ ప్రజల సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ ముస్లిం జెఏసి ఆధ్వర్యంలో నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద పీకాక్ ప్రైడ్ రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రుల ఆత్మీయ అభినందన సన్మాన సభ జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాలీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అత్యవసర కారణాలవల్ల హాజరు కాలేకపోయినా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సభను ఉద్దేశించి ఫోన్లో తన సందేశాన్ని లైవ్ లో వినిపించారు. నగరం లోడింగ్ మదీనా కాంప్లెక్స్ ప్రత్యేక ఉర్దూ డిఎస్సీ తెలంగాణ గురుకులాల్లో జేఎల్పి టిజిటి పోస్టుల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ను ఉర్దూ విభాగంలో తొలగించుట ఆస్తులను కాపాడటం ముస్లింలకు విద్య ఉద్యోగ రాజకీయ పరమైన రంగాల్లో ప్రాధాన్యతను కల్పించడం వంటి పలు అంశాల్లో ఉన్నటువంటి సమస్యలను అధిగ మించి పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభు త్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు ఈ మేరకు ముస్లిం జేఏసీ ప్రతినిధులు సభకు హాజరైన మాన కొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రాలను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆత్మీయంగా సన్మానించారు సభకు హాజరు అయినటువంటి ముస్లిం ప్రతినిధులు కరీంనగర్

-మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి

**జమ్మికుంట, ఫిబ్రవరి 25( నినాదం):** రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి తలకు గాయమైన వ్యక్తిని మానవతా దృక్పథంతో 108 కి కాల్ చేసి దగ్గరుండి చికిత్స కోసం టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ పంపించినట్లు తెలిపారు... ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 8:30 గంటలకు తన వ్యక్తిగత పనులపై కరీంనగర్ వెళ్లి పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా జమ్మికుంట ఇంటికి వస్తుండగా రంగాపూర్ బస్టాండ్ సమీపంలో చెల్పూర్ గ్రామానికి చెందిన కాసిడి మల్లారెడ్డి అనే వ్యక్తి ద్విచక్రవాహనం అతి వేగంగా ప్రక్కన వెళ్తున్న వాహనాల్ని ఓవర్ టేక్ చేస్తూ వెళ్తుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహనంకు డీ కొని అక్కడికక్కడే పడి తలకు తీవ్ర గాయం అయి రక్త స్రావం అవుతుంటే గమనించి రోడ్డు మధ్యలో పడి ఉండి తలకు తీవ్ర రక్త స్రావం అవుతున్న వ్యక్తిని రోడ్డు ప్రక్కకు ఎత్తుకెళ్లి పడుకోబెట్టామని అన్నారు.. వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలియజేసి, జమ్మికుంటకు చెందిన తన మిత్రులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుపగా వారు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా 108 వాహనం చేరుకుని ఘటన స్థలం నుండి ప్రమాదానికి గురైన వ్యక్తిని దగ్గరుండి చికిత్స కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పంపించినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో రాత్రి సమయంలో ప్రమాదం జరిగిన వ్యక్తికి దగ్గరుండి చికిత్స నిమిత్తం సహాయం చేసిన అంబాల ప్రభాకర్ ని పట్టణ ప్రజలు అభినందించారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన క్రమంలో దగ్గరుండి వారికి వైద్య చికిత్స చేపించిన ఘనత అంబాల ప్రభాకర్ దాని కొనియాడారు..

# అధికారుల అండతో ప్రభుత్వ భూములు కబ్జా

**మొదటి పేజీ తరువాయి....** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, కోటార్మూర్, మామిడిపల్లి, ఆర్మూర్, మున్సిపాలిటీగా ఏర్పడగానే పంచాయతీలుగా ఉన్న మూడు గ్రామాలు మున్సిపాలిటీలో కలిసిపోయాయి, అయితే ఈ గ్రామాలు కలిసే ముందు అనేకమైన పర్మిషన్లు గ్రామపంచాయతీ ద్వారా తీసుకొని మున్సిపాలిటీ అయినప్పటికి జిపి పర్మిషన్లతోటే వెంచర్లు ప్లాట్లు ఇళ్ల నిర్మాణం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కూడా కబ్జా చేసుకుని ఆ స్థలాలలో ఇళ్ల నిర్మాణం చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం వెనక పలు విమర్శలు వినిపిస్తున్నాయి, ప్రభుత్వ స్థలాలను గుర్తించడంలో ఎవరి ప్రమేయం ఉంది సర్వేయర్ల దగ్గర గంటల తరబడి తిష్ట వేసి ప్రభుత్వ భూముల గుట్టు తెలుసుకొని నాయానో బయానో ఇచ్చి కోట్లు విలువ చేసే భూమి తాలూకు సర్వే నెంబర్ల తోసహా హద్దులతో కూడిన మ్యాప్ అందిన వెంటనే కబ్జా కోసం కంచెలు వేస్తున్నారు. వీరికి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని లేకుంటే అంత ధైర్యం చేసి కంచెలు వేయరని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ స్థలాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకే ఉంటుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెలిసిన వెంచర్లలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి కాపాడాలి అలాగే వెంచర్లు అపార్ట్మెంట్లు నిర్మాణాల కోసం పర్మిషన్లు ఉన్నాయా లేవా పరిశీలించాలి అనుమతులు లేని వెంచర్ లకు అపార్ట్మెంట్లకు భవనాలకు నోటీసులు జారీ చేయాలి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిని వదిలిపెట్టకుండా జరిమానాలు విధించాలి వీటిపై అధికారులు సమీక్ష జరిపి ఆర్మూర్ మున్సిపాలిటీ నీ అవినీతి అక్రమాలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి అని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ముస్లింల సమస్యల పరిష్కారానికి...

**మొదటి పేజీ తరువాయి...**ఉమ్మడి జిల్లా నుంచి తరలి వచ్చిన పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాదిర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫస్యుద్దీన్ నవాబ్ ను గజమాలతో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, ముఫ్తి యునుస్ ఖాస్మి, మౌలానా అలీముద్దీన్ నిజామి, హాఫిజ్ రిజ్వాన్, కరీంనగర్ ఈద్గా మసీద్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రముఖ స్పెషల్ క్లాస్ ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ కమాలుద్దీన్, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, అబ్దుల్ మతిన్, హఫీజుల్లాతో పాటు జేపీసీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావు, సమద్ నవాబ్, ఖమరుద్దీన్, ఎండి తాజ్, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరాటే కిక్ బాక్సింగ్ వల్ల క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, ఆత్మ రక్షణ లభిస్తుంది

**-ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో వరల్డ్ కరాటే కిక్ బాక్సిక్ గ్రేడింగ్ టెస్ట్ పోటీలు**

**-చీఫ్ ఎగ్జామినర్ఇన్ స్ట్రక్టర్ వసంత కుమార్ అధ్యక్షతన కరాటే కిక్ బాక్సిక్ ప్రదర్శనలు.**

**-శిక్షణ పొందిన చాంపియన్ లకు బెల్ట్ లు, ప్రశంస పురస్కారాలను అందించిన మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్ ):** విద్యార్థిని విద్యార్థులు క్రీడారంగంలో రానిస్తే వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లోని సెయింజన్ స్కూల్ లో ఆదివారం రోజు ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో వరల్డ్ కిక్ బాక్సిక్, కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో శిక్షణ పొందిన బాలబాలికలు మార్షల్ ఆర్ట్స్ కరాటే కిక్ బాక్సిక్ క్రీడల్లో నేర్చుకున్న మెలుకువలను ప్రదర్శించారు. ప్రతిభ చూపించిన చాంపియన్ లకు మేయర్ యాదగిరి సునీల్ రావు తన చేతుల మీదుగా, రెడ్, ఎల్లో, గ్రీన్ బెల్టులతో పాటు షీల్డ్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రదర్శనలో ప్రతిభ చూపిన కరాటే కిక్ బాక్సిక్ క్రీడాకారులను అభినందించారు. మెలుకువలతో పెద్ద చాంపియన్లుగా ఎదగాలని బాల బాలికలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,మార్షల్ ఆర్ట్స్, కరాటే, ఉష్, కిక్ బాక్సిక్ క్రీడల వల్ల శారీరక ధారుఢ్యం, క్రమశిక్షణ, ఆత్మ రక్షణ రావడంతో పాటు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడ లభిస్తాయని తెలిపారు. ఆసక్తితో శిక్షణ పూర్తి చేసి గొప్ప క్రీడాకారునిగా మారితే వారికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని సూచించారు. నేర్చుకునే ప్రతి క్రీడలో క్రీడాకారులు మంచి మెలుకువలు నేర్చుకొని ప్రతిభను కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభను చూపే క్రీడాకారులను ప్రభుత్వం మంచి గుర్తింపును ఇచ్చి...జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పానీపూరి అమ్ముకునే జశ్వాల్ క్రికెట్ క్రీడలో డబుల్ సెంచరీ చేసి. గొప్ప క్రీడాకారునిగా గుర్తింపు సాధించాడని అలాంటి వారిని మీరు ఆదర్శంగా తీస్కొని పట్టుదలతో మీరు ఎంచుకున్న క్రీడల్లో ప్రతిభను చూపించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులకు ఆసక్తి పట్టుదల ఉంటే మీరు ఎంచుకున్న క్రీడలో గొప్పగా ఎదుగుతారని సూచించారు. కరాటే కిక్ బాక్సిక్ ను స్పోర్ట్స్ గా తీస్కొని ఇంకా గొప్పగా ఎదగాలన్నారు. ప్రతిభ ఉన్న వారికి ప్రభుత్వం చాలా ప్రోత్సాహం అందిస్తుందని దాన్ని అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తు లభించాలని కోరుకున్నారు. శిక్షణ పొందిన బెల్టులు, ప్రశంస పురస్కారాలు పొందిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ వసంత్ కుమార్, గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఒత్తులపల్లి గ్రామానికి చెందిన దేవేందర్ పార్థీవ దేహానికి ఎమ్మెల్యే గడ్డం వివేక్ నివాళులు అర్పించి,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిధంగా చెన్నూరు పట్టణానికి చెందిన మృతుడు సైఫ్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించి,అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వారి మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని,మృతి చెందిన వారి కుటుంబాలకు చేయూత అందించడానికి తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ శాసన సభ్యులు నల్లాల ఓదెలు,నాయకులు రాజిరెడ్డి,ఫయాజ్,బాప గౌడ్,మహేష్ తివారి,రాజమల్లు గౌడ్,సుశీల్,శ్రీధర్, శ్రీనివాస్, పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా శ్రీపాదరావు జయంతి

**-ప్రతి ఏటా మార్చి 2న నిర్వహణ**

**-ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**



**మంథని ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):** ఉమ్మడి ఏపీ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని తెలంగాణ ప్రభుత్వం ఇకనుంచి అధికారికంగా నిర్వహించనుంది. ప్రతి ఏటా మార్చి 2న శ్రీపద రావు ఉత్సవాలను అన్ని జిల్లాల్లో అధికారికంగా నిర్వహించేలా కలెక్టర్లకు ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకల కోసం నిర్దిష్ట బడ్జెట్ ను కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దుదిల్ల శ్రీపాద రావు కుమారుడు శ్రీధర్ బాబు ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్నారు. ఇది తన తండ్రిని అరుదైన రీతిలో గౌరవించడమేనని శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాద రావు స్పీకర్ గా పనిచేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన వ్యవసాయ అధికారిణి



**జగిత్యాల, ఫిబ్రవరి 25(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వాణి ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాణి పుష్పగుచ్ఛం అందజేయగా, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల హామీలు నెరవేరుస్తా

**-మంత్రి శ్రీధర్ బాబు హయాంలో**
**-మంత్రపురి శరవేగంగా అభివృద్ధి**

**మంథని ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తామని, అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని, మంత్రి శ్రీధర్ బాబు హయాంలో మంత్రపురి శరవేగంగా అభివృద్ధి సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని మంథని ప్రెస్ క్లబ్లో పాత్రికేయుల




సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని, భవిష్యత్తు కాలంలో అభివృద్ధికి మంథని ఉదాహరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. గెలిచాక 80 రోజుల్లోనే మంథని నియోజకవర్గాన్ని తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి బాట పట్టించారని వారి వివరించారు. అసాధ్యం అనుకున్న టువంటి గోదావరి పైన వంతెన సుసాధ్యం చేసిన ఘనత శ్రీధర్ బాబుకి దక్కుతుందని వారు తెలిపారు. 125 కోట్లతో మంథని గోదావరి తీరం నుండి శివారం వరకు బ్రిడ్జి నిర్మాణం తీసుకొచ్చి, మంథని అభివృద్ధికి శ్రీధర్ బాబు పునాదులు వేశారని వారు తెలిపారు. పెద్దపల్లి - కాటారం ప్రధాన రహదారి నిర్మాణం, మంథనిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో పేర్కొన్న హామీలే కాకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యమవుతాయని వారు తెలిపారు. నూతనంగా నిర్మాణం చేపట్టబోయే బ్రిడ్జికి శ్రీపాద వారధి అని నామకరణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి అండర్ -14 క్రికెట్ పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు

**రామగిరి ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్(ఎస్.జి.ఎఫ్.టి.ఎస్) అండర్-14(బాలురు) క్రికెట్ పోటీలకు ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా (కరీంనగర్, పెద్దపల్లి,జగిత్యాల, సిరిసిల్ల)జట్టు వెళ్ళింది. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని మినీ స్టేడియంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎస్ జి ఎఫ్ టి ఎస్ సెక్రటరీ డాక్టర్ కే. రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కొమురోజ్. శ్రీనివాస్ తెలిపారు. 67 వ ఎస్ జి ఎఫ్ టి ఎస్ క్రికెట్ పోటీలు ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తారు. గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన కరీంనగర్




ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ టి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాల స్టేడియంలో జరిగాయి. ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా( కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల) నుండి రాష్ట్రస్థాయి పోటీలకు క్రికెట్ టీంను ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా నుండి పల్లె సాక్షిత్ రావు(కెప్టెన్),ఎస్.కే సాదిక్(వైస్ కెప్టెన్), ఎం.డి తాజొద్దీన్, అర్.చిరు వెంకట ప్రసాద్, కే. కౌశిక్, అర్. ఆశ్రిత్, సి.హెచ్ రక్షిత్ లు, కరీంనగర్ జిల్లా నుండి ఎం.డి ఆఫ్రిద్, ఏ.సిద్దార్థ, జి. అచ్యుత నాథ్ ఆనంద శాస్త్రి లు , సిరిసిల్ల నుండి జీ.శివనాగ్, డి.చరణ్ తేజ్, జే.నవదీప్, పి.ఈశ్వర ప్రసాద్,మణికంఠ లు, జగిత్యాల జిల్లా నుండి పి.రాహుల్, ఉన్నత్ శౌర్య లు సెలెక్ట్ కాగా,కోచ్%ద%మేనేజర్ గా కే.సాయినాథ్ పటేల్ వీరి వెంట వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్.జీ. ఎఫ్ సెక్రటరీలు పోతన శ్రీనివాస్(కరీం నగర్),కొమురోజు శ్రీనివాస్ (పెద్దపల్లి), పిఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు అంతడుపుల.శ్రీనివాస్,రాచర్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల అభ్యున్నతకై పాటుపడుతున్న మోడీ

**రామగిరి ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
భారతదేశంలో ఒకే చట్టం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కింది అని కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలా అన్నారు... ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్రలో భాగంగా రామగిరి మండలానికి రావడం ఎంతో సంతోషమని అన్నారు..భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలైంది కానీ జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ వల్ల అక్కడ కాలేదు భారతదేశంలో రెండు చట్టాలు విభజించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఏ ప్రధాని కూడా చేయని సాహసం నరేంద్ర మోడీ చేసి జమ్మూ కాశ్మీర్ కూడా విముక్తి కలిగించాడు అని




అన్నారు. 370 ఆర్టికల్ వల్ల అక్కడ ఎస్సీ ఎస్టీలకు ఓబిసి వాళ్లకు రిజర్వేషన్లు కలగలేదని దానివల్ల నష్టపోయింది చాలా పేద కుటుంబాలని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత భారతదేశంలో ఒకే చట్టం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీకే దక్కింది అని చెప్పారు. ఆ తర్వాత ఏ గ్రామానికి వెళ్ళినా కూడా తెలంగాణ ప్రాంతంలో కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోటే గ్రామాలు అభివృద్ధి చెందాయని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదని అన్నారు.. దేశంలో ఎక్కడికి వెళ్లినా గ్రామాలు అభివృద్ధి చెందినా అంటే కేంద్ర నిధుల తోటి అని అలాగే దేశంలో రోడ్లు బాగుపడ్డాయి అంటే కేంద్ర నిధులే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒకే చట్టం ఒకే రకమైన అభివృద్ధి నరేంద్ర మోడీ లక్ష్యం తెలిపారు. రామ మందిరం మీద అనేకమైన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు అయోధ్యలో బాల రామ మందిరాన్ని నిర్మించి ప్రారంభించిన ఘనత నరేంద్ర మోడీది అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి,మజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి, జడ్పీటిసి కందుల సంధ్యారాణి పోచం, బిజెపి రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, పొన్నం సదానందం, తీగల శ్రీధర్, రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జననేతకు అరుదైన గౌరవం

**మంథని ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
మాజీ శాసనసభాపతి దివంగత దుదిళ్ల శ్రీపాదరావుకు అరుదైన గౌరవం కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయమైన విషయమని వారు పేర్కొన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావుకు తెలంగాణ ప్రభుత్వం అరుదైన గౌరవం కల్పించిందని, మార్చి 2 న ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం చాలా ఆనందకరమైన విషయమని వారు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు పోలు శివ, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, డిసీసీ కార్యదర్శి కూడుదల వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంథని సురేష్, ఎల్లంకి వంశీ, గూండా రాజు, ఊరకొండ గణేష్, ఓదేల్, దోరగొర్ల శ్రీనివాస్, ఊట్ల అనిల్, పోరండ్ల రంజిత్, సింగారపు కిష్టయ్య, మద్దెల రాజయ్య, బడికల మనోజ్, మైనార్టీ నాయకులు ఎజాజ్, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోర్దార్ టాకీస్ యూట్యూబ్ ఛానల్ వారి లఘు చిత్రం షూటింగ్




**రామగిరి ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్ లో ఆదివారం జరిగిన జోర్దార్ టాకీస్ యూట్యూబ్ ఛానల్ వారి లఘు చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి పాల్గొని గ్రామీణ ప్రాంత వాతావరణాన్ని చూపిస్తూ , టాలెంట్ ఉన్న వారు యూట్యూబ్ ను జీవన ఉపాధి గా చేసుకొని తమ యొక్క ప్రతిభను ప్రపంచానికి తెలియజేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని గ్రామీణ ప్రాంతాల్లో షూటింగ్ చేస్తూ లోకల్ లో నటన మీద ఆసక్తి ఉన్నవారికి అవకాశం ఇస్తున్న జోర్దార్ టాకీస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మంథని ఇంఛార్జి జనగామ రవి,డైరెక్టర్ మేకల శ్రీకాంత్ యాదవ్, మందల శ్రీనివాస్ రెడ్డి, ఎలబోతరం శ్రీనివాస్,చల్ల రవీందర్,నటీనటులు కొల్లూరి ప్రసాద్, మండల రజినీ,దేవి,జక్కని శ్రీలత నేత, బాలు నాయని తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో చిన్నారులపై కుక్కల దాడి







**రామగిరి ఫిబ్రవరి 25 (నినాదం న్యూస్):**
రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆదివారం కుక్కల దాడుల్లో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణా నగర్ యేసు మూడు సంవత్సరాలు పాత బస్తీలోని కాటా మోక్షిత్ గౌడ్ నాలుగు సంవత్సరాలు శివాలయం సంధిలో కొలిపాక సాన్విక నాలుగు సంవత్సరాలు ఆ ముగ్గురిపై కుక్కలు దాడి చేశాయి ఈ దాడిలో చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన చిన్నారులను హుటాహుటిన కరీంనగర్, గోదావరిఖని ఆసుపత్రులకు తరలించారు.